**Sakshi**

# గ్రూపు-1 మెయిన్స్ పరీక్ష కేంద్రాల్లో మార్పు

సాక్షి, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2011 గ్రూపు-1 మెయిన్స్‌లో భాగంగా ఈనెల 17 నుంచి నిర్వహించనున్న పేపర్లకు సంబంధించిన పరీక్ష కేంద్రాల్లో మార్పులు చేసినట్లు టీఎస్‌పీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 14న జరిగిన పేపరు-1 పరీక్షకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మొత్తం 17 కేంద్రాల్లో 8వేల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యేందుకు వీలుగా చర్యలు చేపట్టామంది. అయితే మొదటి రోజు కేవలం 1,869 మంది మాత్రమే హాజరయ్యారని, వారు మాత్రమే మిగతా పరీక్షలు రాసేందుకు అర్హులని వెల్లడించింది. ఈ నేపథ్యంలో చాలా తక్కువ మంది అభ్యర్థులు ఉన్న 12 కేంద్రాలను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. పరీక్ష కేంద్రం కోడ్ నెంబరు హెచ్‌వై006 నుంచి హెచ్‌వై0017 వరకున్న కేంద్రాల్లో మొదటి రోజు (14వ తేదీన) పరీక్ష రాసిన వారంతా ఈ నెల 17 నుంచి 24 వరకు జరిగే ఐదు పరీక్షలకు హెచ్‌వై005 (కింగ్‌కోఠిలోని భారతీయ విద్యా భవన్) కేంద్రంలో హాజరు కావాలని సూచించింది. వీటికి సంబంధించిన రివైజ్డ్ హాల్‌టికెట్లు, పూర్తి వివరాలను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొంది.